# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



News Portal Designing
Epaper Designing &
Web Hosting
Vn Media
+91 8099779988
vntelugudaily@gmail.com



సంపుటి : 3 | సంచిక : 289 | శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : 5/-
Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




### భారత్-ఇజ్రాయెల్ మధ్య
## కీలక ఒప్పందాలు

- మైత్రి మరింత బలపడిందన్న మోదీ, నెతన్యాహు
- భారత్-ఇజ్రాయెల్ బంధం 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి
- ఏఐ, క్వాంటం టెక్నాలజీపై కొత్త ఒప్పందం.. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు
- సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంఖ్యను 100కి పెంచాలని నిర్ణయం
- తమ బంధం ప్రతి సవాల్‌ను తట్టుకుని నిలిచిందన్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడతామని ఇరు దేశాల స్పష్టీకరణ




## ఇక ఇజ్రాయెల్‌లోనూ మన యూపీఐ సేవలు

ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు అందుబాటులోకి
ప్రధాని మోదీ పర్యటనలో కుదిరిన కీలక ఒప్పందం
వేగంగా, చౌకగా మారనున్న డిజిటల్ లావాదేవీలు
క్రిటికల్ టెక్నాలజీ రంగాల్లోనూ భాగస్వామ్యానికి నిర్ణయం

### ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో
# రాజీ పడొద్దు




- విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- కోర్ అర్బన్ రీజియన్?లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని ఆదేశం
- సమగ్ర నివేదిక అందించిన రాష్ట్ర విద్యా కమిషన్
- అన్ని సౌకర్యాలు కల్పించాలి
- విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదిక

హైదరాబాద్

భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్?లో మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్?ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచనలు చేశారు. - మిగతా3లో



### ఇళ్ల కూల్చివేతల పాపం
## ఆ ముగ్గురు మంత్రులదే

- భూదాన్ భూములపై ముగ్గురు మంత్రుల కన్నుపడింది
- అవసరమైతే సుప్రీంకోర్టు కూడా వెళ్తాం
- కేసీఆర్ ఆదేశాలతోనే నేను ఇక్కడికి వచ్చాను
- అసెంబ్లీలో భూదాన్ అంశాన్ని లేవనెత్తుతాం
- కూలగొట్టిన చోటే గృహప్రవేశాలు చేయిస్తా'
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం

ఖమ్మం శివారు వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్ భూముల్లో మంత్రుల కన్నుపడిన కారణంగానే కూల్చివేతలు చేపట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ - మిగతా3లో

### 'ఆపరేషన్ సిందూర్ 2.0' ఊహలకు
## అందనంత భయంకరంగా ఉంటుంది

- సరిహద్దుల్లో ప్రచ్ఛన్న యుద్ధం సాగిస్తున్న పాకిస్థాన్ : భారత సైనికాధికారి
- ఈసారి ప్రతిస్పందన 'ఆపరేషన్ సిందూర్' కంటే భీకరంగా ఉంటుందన్న ఎల్జీ మనోజ్ కుమార్
- తాము ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనుకాడబోమని హెచ్చరిక




### కుంటి సాకులు చెప్పి
# పారిపోకండి



- "బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాచరికంతో, జేబులు నింపుకొవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది
- 38 వేల కోట్ల పాలమూరు ప్రాజెక్టును.. 1లక్ష కోట్లతో కాళేశ్వరం నిర్మాణం జరిపారు
- 8వ అద్భుతం అంటూ ఆర్భాటం చేసి ప్రారంభించిన కొద్ది రోజులకే మేడిగడ్డ కూలింది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్

ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఒళ్ళంతా విషంతో విమర్శలు చేస్తోందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగే ప్రతీ ఎన్నికకు కాంగ్రెస్‌కు మైలేజ్ పెరుగుతుందన్నారు. బావ బామ్మర్దులు ఒంటి నిండా విషం నింపుకుని మాట్లాడుతున్నారంటూ ధ్వజమెత్తారు. ఆనాడు వైఎస్సార్ రాష్ట్రం అంతటా పాదయాత్ర చేసి.. ప్రజల కష్టాలను తెలుసుకొని ప్రాజెక్టులను తీసుకొచ్చారని పొంగులేటి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాచరికంతో, జేబులు నింపుకొవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది. 38 వేల కోట్ల పాలమూరు ప్రాజెక్టును.. 1లక్ష కోట్లతో కాళేశ్వరం నిర్మాణం జరిపారు. 8వ అద్భుతం అంటూ ఆర్భాటం చేసి ప్రారంభించిన కొద్ది రోజులకే మేడిగడ్డ కూలింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐకి ఇచ్చినా ముందుకు వెళ్లడం లేదు. కమిషన్లు ఎక్కడ ఎక్కువ వస్తాయో అలాంటి ప్రాజెక్టులను - మిగతా3లో





## ఎన్‌సీఈఆర్‌టీ వివాదం- బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి
- న్యాయవ్యవస్థను అగౌరవపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ఆర్ఎస్ఎస్ పాత్రపై విచారణ చేయాలని కాంగ్రెస్ డిమాండ్

### రూల్స్‌కు విరుద్ధంగా
# వసూళ్ల పర్వం

- రిజిస్ట్రేషన్లకు కొత్త విధానం వచ్చినా ఏజెంట్లదే రాజ్యం!
- రిజిస్ట్రేషన్లలో దస్తావేజు లేఖరుల ప్రమేయం తగ్గించేలా ఓటీపీ విధానం
- కొనుగోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా తెచ్చిన ప్రభుత్వం
- ప్రభుత్వ రుసుముల కంటే అదనంగా బాధుతున్న దస్తావేజు లేఖరు, ఏజెంట్లు
- ఆచరణ లోపాలతో ప్రజలకు తప్పని తిప్పలు



హైదరాబాద్

రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం తగ్గించి, కొనుగోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా సర్కార్ వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానం అమల్లోకి తెచ్చింది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొత్త విధానంపై అవగాహన కల్పిస్తూ, సలహాలిచ్చేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అమలుకు నోచుకోవట్లేదు. దీంతో కొనుగోలుదారులకు వచ్చిన ఓటీపీని దస్తావేజు లేఖరులకు చెప్పి వారి ద్వారానే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు సర్కార్ ఓ అడుగు - మిగతా3లో

## విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

- విమాన టికెట్ బుక్ చేశాక 48 గంటల్లో ఫ్రీగా రద్దు లేదా మార్పు
- దేశీయ ప్రయాణానికి 7 రోజులు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు వర్తింపు
- విమానయాన సంస్థల వెబ్‌సైట్లలో బుక్ చేసిన టికెట్లకే ఈ సదుపాయం
- పేరు తప్పుగా పడితే 24 గంటల్లోపు ఛార్జీల్లేకుండా సరిచేసుకునే అవకాశం




## ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి ఉంది!

- డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు పూర్తి బాధ్యత వహించడం తప్పనిసరి
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్
- ఆన్‌లైన్ కంటెంట్, చిన్నారుల భద్రతపై ప్లాట్‌ఫామ్‌లే బాధ్యులు
- డీప్‌ఫేక్, ఏఐ దుర్వినియోగంపై కఠిన నియంత్రణ అవసరం
- నమ్మకాన్ని కాపాడే విధంగా డిజిటల్ రంగంలో సంస్కరణలు



## ‘ఆపరేషన్ సిందూర్ 2.0’ ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుంది

సరిహద్దుల్లో పాకిస్థాన్ సాగిస్తున్న ప్రచ్ఛన్న యుద్ధంపై భారత సైన్యం తీవ్రస్థాయిలో మండిపడింది. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ కంటే ఈసారి ప్రతిస్పందన మరింత భీకరంగా ఉంటుందని వెస్ట్రన్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుందని అన్నారు. గతంలో భారత క్షిపణులు పాక్ వైమానిక స్థావరాలను, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినప్పుడు పాక్ సైన్యం కాల్పుల విరమణ కోసం భారత కాళ్లపై పడిందని ఆయన గుర్తుచేశారు. నేరుగా యుద్ధం చేసే ధైర్యం లేక ప్రాక్సీల ద్వారా ముసుగు దాడులకు పాకిస్థాన్ పాల్పడుతోందని, ఆ దేశం ఒక దుర్భరమైన, బలహీనమైన స్థితిలో ఉందని కటియార్ విశ్లేషించారు. పరిస్థితిని బట్టి తాము ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనుకాడబోమని, గతంలో చేసిన దానికంటే ఈసారి దెబ్బ తీవ్రత మరింత బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఒకవేళ పాక్ తన తీరు మార్చుకోకపోతే, మరోసారి విధ్వంసాన్ని చవిచూడక తప్పదని వ్యాఖ్యానించారు.

## ఇక ఇజ్రాయెల్‌లోనూ మన యూపీఐ సేవలు




భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) తన సేవలను మరో దేశానికి విస్తరించింది. భారత్, ఇజ్రాయెల్ మధ్య డిజిటల్, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ యూపీఐ వినియోగంపై నేడు కీలక ఒప్పందం కుదిరింది. ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటన ముగింపు సందర్భంగా ఈ చారిత్రక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, ఇజ్రాయెల్ దేశీయ చెల్లింపుల వ్యవస్థతో యూపీఐని అనుసంధానిస్తారు. దీనివల్ల ఇరు దేశాల మధ్య చెల్లింపులు మరింత వేగంగా, సులభంగా, తక్కువ ఖర్చుతో పూర్తి చేసేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ పరిణామంపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. “ఇజ్రాయెల్‌లో యూపీఐ వినియోగానికి ఒప్పందం కుదరడం ఆనందంగా ఉంది” అని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంతో ఇరు దేశాల్లోని వ్యాపారాలకు లావాదేవీల ఖర్చులు, సమయం తగ్గుతాయని భావిస్తున్నారు. యూపీఐ ఒప్పందంతో పాటు పలు కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని వెల్లడించారు. “కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, కీలక ఖనిజాలు వంటి రంగాల్లో సహకారం కోసం ‘క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పార్ట్‌నర్‌షిప్’ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అణుశక్తి, అంతరిక్ష రంగాల్లోనూ కలిసి పనిచేస్తాం” అని మోదీ వివరించారు. భారత్‌లో యూపీఐ వ్యవస్థ ఇప్పటికే అత్యంత ప్రజాదరణ పొందింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అధ్యయనం ప్రకారం, దేశంలోని మొత్తం లావాదేవీల్లో 57 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ముఖ్యంగా 18–25 ఏళ్ల యువతలో 66 శాతం మంది యూపీఐని వినియోగిస్తున్నారు. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక సహా 8కి పైగా దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఈ జాబితాలో ఇజ్రాయెల్ కూడా చేరింది.

## విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

విమాన ప్రయాణికులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) శుభవార్త చెప్పింది. టికెట్ రద్దు, రిఫండ్‌లకు సంబంధించి సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్ (సీఏఆర్)ను సవరిస్తూ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ప్రకారం, ప్రయాణికులు టికెట్ బుక్ చేసిన 48 గంటల లోపు ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే టికెట్‌ను రద్దు చేసుకోవచ్చు లేదా మార్పులు చేసుకోవచ్చు. ఈ కొత్త నిబంధనలు మార్చి 26 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే, ఈ ‘లుక్–ఇన్’ పీరియడ్ సదుపాయానికి కొన్ని షరతులు వర్తిస్తాయి. దేశీయ విమాన ప్రయాణానికి కనీసం 7 రోజుల ముందు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు బుక్ చేసుకున్న టికెట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది. కేవలం ఎయిర్‌లైన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా నేరుగా టికెట్లు బుక్ చేసుకున్న వారికే ఈ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. ఒకవేళ వేరే విమానానికి టికెట్ మార్చుకుంటే, ఛార్జీల వ్యత్యాసాన్ని ప్రయాణికులు చెల్లించాల్సి ఉంటుంది. 48 గంటలు దాటిన తర్వాత సాధారణ రద్దు ఛార్జీలు వర్తిస్తాయని డీజీసీఏ స్పష్టం చేసింది. టికెట్లపై పేరు తప్పుగా పడితే, బుక్ చేసిన 24 గంటల్లోపు తెలియజేస్తే ఎలాంటి రుసుము లేకుండా సరిచేసుకోవచ్చని తెలిపింది. ఇక రిఫండ్ల విషయంలోనూ డీజీసీఏ స్పష్టత ఇచ్చింది. ట్రావెల్ ఏజెంట్ల ద్వారా బుక్ చేసుకున్న టికెట్ల రిఫండ్ బాధ్యత కూడా విమానయాన సంస్థలదేనని, 14 రోజుల్లోగా ఆ మొత్తాన్ని వాపసు ఇవ్వాలని ఆదేశించింది. క్రెడిట్ కార్డ్ చెల్లింపుల రిఫండ్‌ను 7 రోజుల్లో, ఆఫీసులో నగదు చెల్లింపులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొంది. బేస్ ఫేర్ నాన్–రిఫండబుల్ అయినప్పటికీ, పన్నులు, ఇతర ఛార్జీలను తప్పనిసరిగా వాపసు ఇవ్వాలని స్పష్టం చేసింది.

## ‘రాహుల్ ఏజ్ పెరుగుతోంది- కానీ ఆ గద్దె దక్కదు’

ఇజ్రాయెల్? పార్లమెంట్?లో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ చేసిన విమర్శలను బీజేపీ గురువారం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీకి వయసు అయిపోతోందని, ఆయనకు ప్రధాని అయ్యే అవకాశం లేనందున కాంగ్రెస్? అసంతృప్తితో ఉందని ఎద్దేవా చేసింది. “రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం పూర్తిగా రాజీపడ్డారు. దేశ తొలి ప్రధానిగా ఉన్న సమయంలో జవహర్?లాల్ నెహ్రూ భారత భూభాగాలను చైనా, పాకిస్థాన్?లకు ఎందుకు కానుకగా ఇచ్చేశారో కాంగ్రెస్ దేశానికి చెప్పాలి” అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర డిమాండ్ చేశారు. అంతకుముందు, ఇజ్రాయెల్ పార్లమెంట్?లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని కాంగ్రెస్ తప్పుబట్టింది. ఇజ్రాయెల్? ప్రధాని బెంజమిన్ నెతన్యాహును మోదీ నిస్సిగ్గుగా సమర్థించారని విమర్శించింది. “గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న, వేలాది మంది పాలస్తీనియన్లను ఆకలితో అలమటించేలా చేస్తున్న నెహన్యాహు ప్రభుత్వానికి మోదీ నిస్సిగ్గుగా మద్దతు ఇచ్చారు” అని కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్? శర్మ ఎక్స్ వేదికగా విమర్శించారు.

**బీజేపీ కౌంటర్ ఎటాక్?**

కాంగ్రెస్ విమర్శలపై బీజేపీ ప్రతిదాడికి దిగింది. దేశానికి, ప్రధాని మోదీకి ఏదైనా మంచి జరిగినప్పుడు కాంగ్రెస్? దానిని ‘చెడు వార్త’గా భావిస్తుందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విమర్శించారు. “ఇజ్రాయెల్ పార్లమెంట్?లో ప్రధాని మోదీకి లభించిన గౌరవం దేశానికే గర్వకారణం. అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా మోదీ, మోదీ అని నినదించారు. అది 140 కోట్ల భారతీయుల పట్ల ఇజ్రాయెల్ ప్రజలకు ఉన్న ప్రేమకు నిదర్శనం” అని ఆయన పేర్కొన్నారు. “భారత్?–ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాల బలోపేతానికి మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఆయనకు స్పీకర్ ఆఫ్? ది కెన్సెట్? మెడల్? లభించింది. కానీ అధికారం (ప్రధాని పీఠం) దక్కలేదనే బాధలో కాంగ్రెస్ ఉంది. రాహుల్ బాబాకు వయస్సు మళ్లుతోంది. కానీ ఆయనకు ప్రధాని పీఠం దక్కదు.”

**నెహ్రూపై తీవ్ర ఆరోపణలు**

ఎప్?స్టీన్? ఫైల్స్ ప్రభావంతో మోదీ రాజీపడ్డారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించడంపై సంబిత్ పాత్ర తీవ్రంగా స్పందించారు. ఆయన జవహర్?లాల్? నెహ్రూపై సంచలన ఆరోపణలు చేశారు. నెహ్రూ హయాంలో భారత్? మ్యాప్?ను శాశ్వతంగా మారుస్తూ చైనా, పాకిస్థాన్?లకు కీలక భూభాగాలను అప్పగించారని ఆరోపించారు. చైనాకు కోపం వస్తుందనే భయంతో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వాన్ని తిరస్కరించారని అన్నారు.

# భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు



భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు ప్రతి సవాల్‌ను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని ‘శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం’స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. అంతకుముందు ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు ‘క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్’ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలను వినియోగించేందుకు ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావడంతో, వాటి సంఖ్యను 100కు పెంచనున్నట్లు వెల్లడించారు. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై ఇరు దేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టం చేశారు. గాజా శాంతి ప్రణాళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ ‘క్నెస్సెట్’లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు నెతన్యాహుకు, ఇజ్రాయెల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మోదీ పర్యటన చిన్నదే అయినా అద్భుతం: నెతన్యాహు ప్రశంసలు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన చిన్నదే అయినప్పటికీ, అది అసాధారణంగా ఫలవంతమైందని, హృదయాలను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. గురువారం జెరూసలేంలో ఇరు నేతల మధ్య చర్చల అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “ఇది ఒక అద్భుతమైన పర్యటన. పర్యటన ముగింపు కూడా అంతే అద్భుతంగా ఉంది. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ ‘నెస్సెట్’లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసింది” అని నెతన్యాహు ప్రశంసించారు. ఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. ఇది ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ నాయకత్వం లోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబిచ్చారు. “ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించ దగిన ప్రాచీన నాగరికతలు. భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలం” అని అన్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరి సామర్థ్యాన్ని వెలికితీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని మోదీకి నెతన్యాహు దంపతులు ఘన స్వాగతం పలికారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

# ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి ఉంది!

డిజిటల్ ప్రపంచంలో ప్లాట్‌ఫామ్‌లు ఇకపై బాధ్యత నుంచి తప్పించుకోలేవని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. తాము ప్రదర్శించే లేదా ప్రచురించే ప్రతి కంటెంట్‌కు పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన కఠిన హెచ్చరిక చేశారు. ఆన్‌లైన్‌లో చిన్నారులు, సాధారణ పౌరుల భద్రతను కాపాడటం వారి ప్రాథమిక కర్తవ్యమని తెలిపారు. డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడిన కేంద్ర మంత్రి, వేల ఏళ్లుగా మనుషుల సమాజం నిర్మించుకున్న విశ్వాస వ్యవస్థలను డిజిటల్ వేదికలు దెబ్బతీయకూడదని సూచించారు. కుటుంబం నుంచి న్యాయవ్యవస్థ, మీడియా, శాసనసభ వరకు ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి పనిచేస్తుందని గుర్తుచేశారు. అదే నమ్మకాన్ని డిజిటల్ ప్రపంచం కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.



**చట్టబద్ధమా కాదా అన్నది పరిశీలించాల్సిందే!**

డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఇప్పటివరకు తాము కేవలం వేదిక మాత్రమేనని చెప్పే రోజులు ముగిశాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచానికి ఆతిథ్య వేదికలుగా మారిన ఈ ప్లాట్‌ఫామ్‌లు తమ వద్ద ప్రసారం అయ్యే సమాచారంపై బాధ్యత వహించాల్సిందేనని చెప్పారు. ఒక హోటల్ యజమాని తన హోటల్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకునే బాధ్యత తీసుకున్నట్లే, డిజిటల్ వేదికలు కూడా తమ వద్ద హోస్ట్ అయ్యే కంటెంట్ చట్టబద్ధమా కాదా అన్నది పరిశీలించాలన్నారు.

**చట్టపరమైన చర్యలు తప్పవ్**

అల్గారిథమ్‌ల ద్వారా వ్యాప్తి చెందే సమాచారం మోసపూరితమైందా? పౌరులకు హాని కలిగిస్తుందా? చిన్నారులపై ప్రభావం ఉంటుందా? నేరాలకు దోహదపడుతుందా? వంటి ప్రశ్నలకు ప్లాట్‌ఫామ్‌లే సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. బాధ్యతను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా!**

ఏఐ ఆధారిత కంటెంట్‌పై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేరొకరి ముఖం, గొంతు, వ్యక్తిత్వాన్ని అనుమతి లేకుండా ఉపయోగించి కంటెంట్ సృష్టించడం అనైతికమని, దానికి నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. డీప్‌ఫేక్‌ల ద్వారా లేనిది ఉన్నట్లు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు. ఇలాంటి సాంకేతికతలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని చెప్పారు.

**భవిష్యత్తులో డిజిటల్ రంగ అభివృద్ధికి కీలకం**

మీడియా పాత్రను ఉదాహరణగా తీసుకుంటూ, సమాచారాన్ని ధ్రువీకరించి మాత్రమే ప్రచురించడం, పాక్షికత లేకుండా వ్యవహరించడం, బాధ్యత వహించడం వంటి విలువల వల్లే మీడియాకు విశ్వసనీయత వచ్చిందన్నారు. ఇదే ధోరణిని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు కూడా అనుసరించాలన్నారు. త్వరగా మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా డిజిటల్ రంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. సమాజం కోరుతున్న ఈ మార్పును ప్లాట్‌ఫామ్‌లు గౌరవించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని కాపాడటమే భవిష్యత్తులో డిజిటల్ రంగ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

**సమాజానికి మేలు చేసే దిశగా!**

ఇక రైల్వే రంగంలో సాంకేతికతను మరింతగా ప్రోత్సహించేందుకు కేంద్రం రైల్‌టెక్ విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. స్టార్టప్‌లు, పరిశోధకులు సులభంగా రైల్వేలతో అనుసంధానం కావడానికి ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఎండ్ టు ఎండ్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ రూపంలో అమలు చేస్తామని వెల్లడించారు. కొత్త సాంకేతికతలను ప్రయోగాత్మకంగా అమలు చేసి రైల్వే సేవలను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. డిజిటల్ వేదికలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజానికి మేలు చేసే దిశగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. పిల్లలు, పౌరుల భద్రతను కాపాడుతూ విశ్వసనీయ సమాచారాన్ని అందించడమే వారి ప్రధాన బాధ్యత అని ఆయన తేల్చిచెప్పారు.

# ఎన్‌సీఈఆర్‌టీ వివాదం- బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో ‘న్యాయవ్యవస్థలోని అవినీతి’ గురించి ఒక అధ్యాయం చేర్చడంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ వివాదాస్పద అంశాన్ని పిల్లల పాఠ్యాంశంగా రూపొందించిన వారిని బాధ్యులుగా చేస్తామని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గురువారం పేర్కొన్నారు. ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై పూర్తి గౌరవం ఉందని, ఆ వ్యవస్థను అగౌరవపరిచే ఉద్దేశం ఏమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థను అప్రతిష్ఠపాలు చేసే ఒక సంఘటిత కుట్ర జరిగినట్లు కనిపిస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ఈ కీలక ప్రకటన చేయడం గమనార్హం.

**బీజేపీ స్టాండ్ ఇదే!**

మరోవైపు బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. ఎన్?సీఈఆర్?టీ పుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతి గురించి ఉన్న వివాదాస్పద అధ్యాయాన్ని ‘సున్నితమైన అంశంగా’ అభివర్ణించింది. తాము దేశ న్యాయవ్యవస్థను గౌరవిస్తామని, దాని నిష్పాక్షిక పనితీరు పట్ల గర్విస్తున్నామని పేర్కొంది. “ఇది చాలా సున్నితమైన అంశం. పార్టీ ప్రతినిధిగా నేను ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను. భారత్?లోనే కాకుండా ప్రపంచం మొత్తంలో భారత న్యాయవ్యవస్థ అంత స్వతంత్రమైనది, అర్హత కలిగినది మరెక్కడా లేదని నేను చెబుతాను. భారత న్యాయవ్యవస్థ పట్ల మనందరికీ ఎంతో గౌరవం, గర్వం ఉన్నాయి. ఇది ప్రతి ఒక్కరి హృదయంలోని భావన.”

బుధవారం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు, ప్రభుత్వం న్యాయవ్యవస్థకు అండగా ఉంటుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారని సంబిత్ పాత్ర గుర్తుచేశారు.

**ఆ పుస్తకంపై నిషేధం**



వివాదాస్పద ఎన్?సీఈఆర్?టీ 8వ తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో అవినీతి, భారీగా పేరుకుపోయిన కేసులు, సరిపడా సంఖ్యలో న్యాయమూర్తులు లేకపోవడం వంటివి న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లుగా పేర్కొన్నారు. అంతేకాదు న్యాయవ్యవస్థలో అవినీతి అనే సబ్?ఛాప్టర్?ను చేర్చారు. ఇదే తీవ్ర వివాదానికి దారి తీసింది. అందుకే ఈ పాఠ్యపుస్తకంపై సుప్రీంకోర్టు పూర్తిస్థాయి నిషేధం విధించింది. అంతేకాదు ఫిజికల్, డిజిటల్ రూపంలో ఉన్న అన్ని కాపీలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది.

తాము రూపొందించిన 8వ తరగతి పాఠ్యపుస్తకంలో ‘అనుచిత కంటెంట్ ఉండడం’పై నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) క్షమాపణలు చెప్పింది. సదరు పాఠ్యాంశాన్ని తొలగిస్తామని పేర్కొంది. ఇది జరిగిన ఒక రోజు తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్, “వారు తుపాకీతో కాల్చారు. న్యాయవ్యవస్థ రక్తమోడుతోంది” అంటూ ఎన్‌సీఈఆర్‌టీపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

**పాత్రపై విచారణ చేయాలి!**

మరోవైపు ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో ‘న్యాయవ్యవస్థలోని అవినీతి’ అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ సమర్థించారు. గత దశాబ్ద కాలంగా పాఠ్యపుస్తకాల రూపకల్పనలో ‘రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్’ (ఆర్ఎస్ఎస్) సాగించిన ‘దుర్మార్గపు, ద్వేషపూరిత చర్యల’పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. “ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో న్యాయవ్యవస్థపై ఉన్న విమర్శనాత్మక ప్రస్తావనల పట్ల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం సరైనదే. నిజానికి గత దశాబ్దకాలంగా ఈ పుస్తకాలను తిరిగి రాసిన తీరు సిగ్గుచేటు. ఇది ఆర్?ఎస్?ఎస్ చేస్తున్న దుర్మార్గపు, కుట్రపూరితమైన పని. వాస్తవానికి ఈ మొత్తం ముఠాపై విచారణ జరగాలి.”

**వారికి షోకాజ్ నోటీసులు**

పిల్లల పాఠ్యపుస్తకంలో ‘న్యాయవ్యవస్థలో అవినీతి’ అనే ఉప–అధ్యాయాన్ని చేర్చినందుకు విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శికి, ఎన్?సీఈఆర్?టీ డైరెక్టర్? దినేశ్ ప్రసాద్ సక్లానీకి సుప్రీంకోర్టు గురువారం షోకాజ్? నోటీసులు జారీ చేసింది. కోర్టు ధిక్కార చర్యలు, ఇతర చట్టాల కింద వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలని కోరింది. వాస్తవానికి ఇప్పటికే ఎన్?సీఈఆర్?టీ క్షమాపణలు చెప్పినప్పటికీ, ఈ అంశంపై సుమోటోగా చేపట్టిన విచారణను నిలిపివేయడానికి నిరాకరించింది. అంతేకాదు ఈ ఉత్తర్వులు ఉల్లంఘించే ఏ ప్రయత్నమైనా న్యాయపరిపాలనలో నేరుగా జోక్యం చేసుకున్నట్లు, కోర్టు ధిక్కారచర్యలు చేపట్టినట్లే భావిస్తామని హెచ్చరించింది. సదరు వివాదాస్పద అధ్యాయాన్ని ఆమోదించిన టీచింగ్–లెర్నింగ్ మెటీరియల్స్ కమిటీకి సంబంధించిన పూర్తి రికార్డులను సమర్పించాలని సుప్రీంకోర్టు ఎన్?సీఈఆర్?టీని ఆదేశించింది. ముఖ్యంగా ఆ పాఠ్యాంశ రూపకల్పన బృందంలోని సభ్యుల పేర్లు, వారి అర్హతలు, ఇతర వివరాలను అందజేయాలని స్పష్టం చేసింది.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దు

-మొదటిపేజీ తరువాయి

బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పని సరిగా పాలు ఉండేలా చూడాలని, ఆ పాలు విజయ డైరీ నుంచి సేకరించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీ వినియోగించాలన్న సీఎం కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో రవాణాతో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్?ల ఏర్పాటుపైన అధ్యయనం చేయాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్స్?లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని ఆదేశించారు. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్లని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర విద్యావిధానం రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక సమర్పించారు. అనంతరం ఆకునూరి మురళి మీడియాతో మాట్లాడుతూ 305 స్కూళ్లను సందర్శించామని తెలిపారు. కేవలం పాఠశాల విద్యాలోనే 52 అంశాలతో కూడిన నివేదికను రేవంత్ రెడ్డికి సమర్పించినట్లు చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో 46 సమావేశాలు జరిపామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెట్టాలని సిఫార్సు చేశామని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదికను రూపొందించామని తెలిపారు.

**ప్రభుత్వం పాఠశాలల్లో బస్సు సౌకర్యం ఏర్పాటు**



ప్రైవేటు స్కూళ్లలో ఫీజులపై కొన్ని సిఫార్సులు చేశామని, స్కూల్ డిస్ట్రిక్ ఉండాలని కొన్ని సిఫార్సులు చేశామని, ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ఉండాలని సిఫార్సు చేశామని ఆకునూరి మురళి అన్నారు. గతంలో ఆరుట్ల స్కూల్‌లో 600 మంది ఉండేవారని, ప్రస్తుతం ఆరుట్ల స్కూల్‌లో 1,600 మంది విద్యార్థులకు పెరిగారని గుర్తు చేశారు. ప్రతి మండలంలో రెండు ప్రభుత్వం పాఠశాలల్లో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని తెలిపారు.

**నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు ఇంగ్లిష్‌లో భోధన**

రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు 434 సిఫార్సులు చేసినట్లు ఆకునూరి మురళి వెల్లడించారు. ప్రతి మండలంలో సగటున 3 పాఠశాలలు ఉండేలా చర్యలు చేపట్టాలని నివేదించినట్లు తెలిపారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేకమైన వ్యవస్థ ఉండాలని సిఫార్సు చేసినట్లు మురళి వివరించారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు ఇంగ్లిష్‌లో భోధన ఉండాలని నివేదికలో పేర్కొన్నట్లు చెప్పారు.

"కేవలం పాఠశాల విద్యాలోనే 52 అంశాలతో కూడిన నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి సమర్పించాం. 305 స్కూళ్లను సందర్శించాం. స్కూల్ డిస్ట్రిక్ ఉండాలని కొన్ని సిఫార్సులు చేశాం. ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ఉండాలని సిఫార్సు చేశాం. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేకమైన వ్యవస్థ ఉండాలని సిఫార్సు చేశాం.'

# ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్
# ఆ బస్సుల్లో టికెట్ ధరల తగ్గింపు

ప్రయాణికుల కోసం టీజీఎస్? ఆర్టీసీ 'చల్లని' శుభవార్త ప్రకటించింది. సంస్థ నష్టాలను తగ్గించి ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్?) పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో ఉన్న మెట్రో డీలక్స్ బస్సులతో పాటు ఎలక్ట్రిక్? మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్ రేట్లను తగ్గిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారి డిపో మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేశారు. మార్చి 1 నుంచి మే చివరి వరకు తగ్గింపు ధరలు అమల్లో ఉండనున్నాయి. ఈ వేసవిలో సూర్యుడి భగభగల నేపథ్యంలో ఏసీ ప్రయాణికులను ఆకర్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

**ప్రయోజనాలు ఏంటో తెలుసా!**

హైదరాబాద్ మహానగరంలో ప్రస్తుతం 275 మెట్రో డీలక్స్? బస్సులు 255 ట్రిప్పులు, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు 731 ట్రిప్పులు తిరుగుతున్నాయి. వీటిలో 60 శాతానిపైగా ఆక్యుపెన్సీనే లేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడున్న ధరలను సవరించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఆ సవరించిన ధరల జాబితాను చూస్తే ఇలా ఉన్నాయి. మెట్రో డీలక్స్? బస్సులో గతంలో నాలుగు కిలోమీటర్ల ప్రయాణానికి రూ.30 టికెట్? ఉండగా, ప్రస్తుతం దాన్ని రూ.25కు తగ్గించారు. ఇక ఈ-మెట్రో ఏసీ సర్వీసులో గతంలో రూ.35 ఉండగా ఇప్పుడు రూ.25కి తగ్గించారు.

పాత, కొత్త ధరలను పోల్చితే ప్రయాణికులకు లబ్ధి ఇలా

| దూరం (కి.మీలలో ) | మెట్రో డీలక్స్? ఆదా (రూ.ల్లో) | ఈ- మెట్రో ఏసీ ఆదా |
|---|---|---|
| 1-3 | 0 నుంచి 10 | 5 నుంచి 10 |
| 4-15 | 5 నుంచి 10 | 10 నుంచి 15 |
| 16-21 | 10 నుంచి 15 | 10 నుంచి 15 |
| 22-30 | 5 నుంచి 10 | 5 నుంచి 10 |

**మరో 1085 ఎలక్ట్రిక్ బస్సులు**

గ్రేటర్ హైదరాబాద్‌లో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు త్వరలోనే




రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. నగరంలో ప్రజా రవాణాను మరింత వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం ఈ డ్రైవ్? పథకం కింద టీజీఎస్? ఆర్టీసీ ఎలక్ట్రిక్? బస్సులను అందుబాటులోకి తీసుకురానుంది. రాబోయే రోజుల్లో విద్యుత్? రవాణా వ్యవస్థ దిశగా మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా సంస్థ 1085 ఎలక్ట్రిక్? బస్సులను తీసుకు వస్తుంది.

**పాస్‌లు ఉన్నాయి కానీ బస్సుల్లేవు!**

నగరంలో ప్రతి నెల పది వేల మంది ఆర్డినరీ మంత్లీ పాస్?లు తీసుకుంటున్నారు. ఎక్స్?ప్రెస్? పాస్?లు 80,000 మంది, మెట్రో డీలక్స్? బస్సు పాసులు 9000 మంది తీసుకుంటున్నారు. డీలక్స్? పాస్? తీసుకున్నవారికి ఆర్డినరీ, ఎక్స్?ప్రెస్?లలోనూ ప్రయాణించే సౌకర్యం కూడా ఉంది. దీని వల్ల సులభతర ప్రయాణం, సౌకర్యవంతంగా ఉంటుందని డీలక్స్? పాస్? తీసుకుంటే సర్వీసులు తగ్గుతున్నాయి. గత సంవత్సరంలో ఏప్రిల్?లో మెట్రో డీలక్స్? బస్సులను రోడ్డెక్కించిన ఆర్టీసీ, మొదట్లో 1ఎ ,49 వీ, 3ఖ, 3, 3ఖూ, 16 ూ మార్గాల్లో ప్రారంభించింది. ఈ తర్వాత మరికొన్నింటిని ఈసీఐఎల్? క్రాస్?రోడ్స్?, ఏఎస్?రావునగర్?, సఫిల్?గూడ, అనుటెక్స్?, మల్కాజిగిరి, మెట్టుగూడ, రైల్? నిలయం, సికింద్రాబాద్?, అఫ్జల్?గంజ్?, క్రాస్?రోడ్స్, బర్కత్?పురా, విద్యానగర్?, తార్నాక తదితర ప్రాంతాలకు సర్దుబాటు చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లకు బస్సులను వేరే మార్గాలకు మళ్లించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

# జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం
# ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు

హైదరాబాద్ నగరంలో అగ్నిప్రమాదాలు జరగడం, కొన్నిసార్లు ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, మరికొన్నిసార్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడటం కొత్తేమీ కాదు. జనవరి నెలలో నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన ఐదుగురు మృతి చెందారు. ఈ విషాధ ఘటన మరువక ముందే ఫిబ్రవరి 20న అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ప్రాణాలతో బయటపడ్డారు. తాజాగా జూబ్లీహిల్స్?లోని ఓ వస్త్రదుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.

**ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు**

జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని ఓ వస్త్రదుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం కలకలం సృష్టించింది. చెక్‌పోస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఓ వస్త్ర దుకాణం వెలపల అంటుకున్న మంటలు క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. భవనానికి ముందు భాగంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్?తో చేసిన దేవాలయ నమూనా పూర్తిగా దగ్ధమైంది. గత కొంత కాలంగా స్టోర్ మూసి వేసి లోపల ఆధునీకరణ పనులు చేస్తున్నారు. వారం రోజులుగా నలుగురు అక్కడ పని చేస్తున్నారు. వారంతా మంటలు గమనించి అతి కష్టంమీద బయటకు వచ్చారు.

**వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం**

మొదటి అంతస్తు నుంచి వ్యాపించిన మంటలు నాల్గో అంతస్తు వరకూ వ్యాపించడం గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందిచారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఘటనాస్థలంలో డీఆర్ఎఫ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సైతం చేరుకుని ఫైర్ సిబ్బందికి ఆటంకం కలగకుండా చూశారు.

**చనిపోతామని భయమేసింది**

వారం రోజులుగా లోపల వెల్డింగ్ సహా ఇతర పనులు చేస్తున్న నలుగురు పనివాళ్లు ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మొదటి అంతస్తులో పని చేస్తుండగా తొలుత మంటలు కింద అంటుకోగా, క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. మంటలు చూసి వెంటనే అక్కడి నుంచి పై అంతస్తులకు వెళ్లారు. పొగలు దట్టంగా ఉండటంతో ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు. చివరకు మొదటి అంతస్తులో భవన అద్దాలను పగలకొట్టి బయటపడ్డారు. మంటలు వచ్చిన వెంటనే తమతో పాటు ఉన్న ఓనర్ బయటకు వెళ్లిపోయాడని, తమను అప్రమత్తం చేసి ఉంటే ఇంకా ముందే బయటకు వచ్చేవాళ్లమని పని వాళ్లు చెబుతున్నారు. ఓ దశలో శ్వాస ఆడక చనిపోతామని భయమేసిందని వెల్లడించారు. మరోవైపు ఘటనాస్థలాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పరిశీలించారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**దర్యాప్తులో తెలుస్తుంది**

11.20 ఫైర్ కాల్ వచ్చిందని, మూడు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పివేశామని ఘటనపై దర్యాప్తు చేస్తామని సికింద్రాబాద్ అగ్నిమాపక అధికారి శ్రీరాజు తెలిపారు. భవనానికి అగ్నిమాపక శాఖ అనుమతులు ఉన్నాయో లేదో అని దర్యాప్తులో తెలుస్తుందని అన్నారు. మంటలను ఆర్పేందుకు సుమారు 30మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారని అయన వెల్లడించారు.

"11.20 ఫైర్ కాల్ వచ్చింది. లోపల ఎలాంటి మెటీరియల్ లేదు. మూడు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పేశాం. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తాం. లోపల ఉన్నావారు ఘటన జరిగిన వెంటనే బయటకు వచ్చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం లేదు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తాం. " – శ్రీరాజు, సికింద్రాబాద్ అగ్నిమాపక అధికారి

**భద్రత కాగితాలకే**

హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం జరిగినప్పుడే నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వస్తుండడం విచిత్రం. ప్రమాదం జరిగిన తర్వాత సీజ్ చేయడం, కేసులు, కమిటీలు ఇవన్నీ పరిపాటిగా మారాయి. ప్రమాదం జరగడానికంటే ముందే నిరంతరం విస్తృత తనిఖీలు ఎందుకు లేవనేది సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోతుంది. ఎన్ని భవనాల సెల్లార్లలో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగుతున్నాయో? స్పష్టమైన డేటా లేకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరం అభివృద్ధి చెందుతున్న కొద్దీ భవనాలు ఎత్తు కూడా పెరుగుతోంది. కానీ భద్రత మాత్రం కాగితాలకే పరిమితమవుతోంది. ఎంత మంది మరణించినా ప్రభుత్వ విభాగాలకు మాత్రం కనువిప్పు కలగడం లేదు.

## రూల్స్‌కు విరుద్ధంగా వసూళ్ల పర్వం

-మొదటిపేజీ తరువాయి

ముందుకేసింది. కానీ ఆచరణలో లోపాలతో వినియోగదారులకు తిప్పలు తప్పట్లేదు. ఓటీపీ విధానంతో కొనుగోలుదారులు నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ప్రభుత్వం సౌలభ్యం కల్పించింది. ఇదంతా బాగానే ఉన్నా, నల్గొండ జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఎక్కడా కనిపించట్లేదు. కాస్త చదువుకున్న వారైనా నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేస్తే పని పూర్తయ్యే పరిస్థితులు లేవు. సొంతంగా వెళ్తే ఫలానా దస్త్రాలు లేవు, అవి కావాలి, ఇవి కావాలి అంటూ అధికారులు కొర్రీలు పెట్టడం సాధారణమైంది. దస్తావేజు లేఖరులు, వారి ఏజెంట్లు, దళారులు అడిగిన కాసులు ముట్టచెబితేనే ఫైలు ముందుకు కదులుతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో మధ్యవర్తులను ఆశ్రయించి స్థిరాస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వస్తోంది.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా**

రిజిస్ట్రేషన్ కోసం ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఇందులో కొనుగోలుదారు, అమ్మకందారు వివరాలు, భూమి వివరాలు పొందుపరచాలి. తర్వాత ఆ దస్తావేజులు సబ్ రిజిస్ట్రార్ వద్ద పరిశీలన, కంప్యూటరీకరణ, చెక్ లిస్టు ప్రక్రియకు వెళ్తాయి. మళ్లీ సబ్ రిజిస్ట్రార్ వద్దకు రాగానే ఆయన తన వేలిముద్ర ద్వారా లాగిన్ చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తారు. ఫొటోలు దిగడం, వేలిముద్రలు వేయడం వంటి పనులు కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. వీటన్నిటిపై సరిగ్గా అవగాహన కల్పించే వాళు లేకపోవడంతో చాలా మంది ప్రైవేటుగా రైటర్ల వద్దకు వెళ్లి, అక్కడే డాక్యుమెంటేషన్ చేయిస్తున్నారు. వారు అన్నీ కలిపి ప్రభుత్వ రుసుముల కంటే అదనంగా బాదుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

**అవగాహన కల్పిస్తే మేలు**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఓటీపీ విధానంతో ఆన్‌లైన్‌లో దస్తావేజులను ఉపయోగించుకునే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. చివరకు తమ దస్తావేజు సరిగా ఉండాలంటే ప్రైవేటు రైటర్ల వద్దకే వెళ్లాలని సబ్ రిజిస్ట్రార్ సిబ్బందే పంపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కార్యాలయ వేళలు ముగిసిన తర్వాత డాక్యుమెంట్‌కు ఇంత అని పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఓటీపీ విధానంపై అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

గతంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మధ్యలో ఉండే ఏజెంట్లు, రిజిస్ట్రార్? మధ్య ఒప్పందం కుదిరి ఒక ఫైల్‌కు ఇంత రుసుము చెల్లించాలని కస్టమర్?పై వేసే పరిస్థితి ఉండేది. పాత పద్ధతి స్థానంలో ఓటీపీ విధానం తీసుకొచ్చి, ఫైల్? సబ్?మిట్ చేసి ఓటీపీ నంబర్ ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. కానీ ఇప్పుడున్న టెక్నాలజీపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. రూ.3-6 వేలు చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది"- సలీం, స్థానికుడు

**దళారులను ఆశ్రయించొద్దు**

రిజిస్ట్రేషన్ ఇతర సేవల కోసం లేఖరులు, ఏజెంట్లు, దళారులను సంప్రదించాల్సిన అవసరం లేదని నల్గొండ ఇంఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ వెంకట్ రెడ్డి తెలిపారు. కార్యాలయానికి వచ్చి సందేహాలు అడిగితే పూర్తి సమాచారం అందించేలా సిబ్బంది అందుబాటులో ఉన్నారని అంటున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఓటీపీ విధానం అవగాహన కల్పిస్తే అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలందుతాయని వినియోగదారులు కోరుతున్నారు.

## కుంటి సాకులు చెప్పి పారిపోకండి

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ పెద్దలు టేకప్ చేశారు. "రాష్ట్ర ప్రయోజనాల ఒక్క నీటి చుక్కను వదులుకోమంటూ సీఎం, ఉత్తమ్ చెప్తూనే ఉన్నారు. శవాల మీద చిల్లర వేరుకునే ఆలోచనతో బావ బామ్మర్ది ప్రవర్తన ఉంది. వారు పేడ్ ఆర్టిస్టులతో ఆరోపణలు చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ లో చర్చ పెడదాం.. కుంటి సాకులు చెప్పి పారిపోకండి. విషం చిమ్మడం మానేయండి.. ప్రజల కోసం ప్రభుత్వానికి మంచి సూచనలు ఇవ్వండి" అంటూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

## ఇళ్ల కూల్చివేతల పాపం ఆ ముగ్గురు మంత్రులదే

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. ఈరోజు(గురువారం, ఫిబ్రవరి 26వ తేదీ) బాధితుల్ని పరామర్శించడానికి వెళ్లిన కేటీఆర్.. ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. 'ఇళ్ల కూల్చివేతలపాపం ఆ ముగ్గురు మంత్రులదే. భూదాన్ భూములపై ముగ్గురు మంత్రుల కన్నుపడింది. అవసరమైతే సుప్రీంకోర్టు కూడా వెళ్తాం. కేసీఆర్ ఆదేశాలతోనే నేను ఇక్కడికి వచ్చాను. అసెంబ్లీలో భూదాన్ అంశాన్ని లేవనెత్తుతాం. కూలగొట్టిన చోటే గృహప్రవేశాలు చేయిస్తా' అని కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు. '2014 ఏప్రిల్‌లో భూదాన్ బోర్డు ద్వారా 1895 మందికి అంటే దాదాపు 1900 మందికి 100 గజాల చొప్పున పట్టాలు ఆనాడు భూదాన్ బోర్డు ఇవ్వడం జరిగింది. ఇవాళ మేము అక్కడికి వెళ్తే బాధితులు వెలుగుమట్లలో పట్టాలు చూపెడతా ఉన్నారు. విచిత్రం ఏమంటే ఇవాళ ఆ పట్టాలు ఫ్రాడ్ అని చెప్పి, ఫోర్జరీ అని చెప్పి అధికారులు చెప్తా ఉన్నారు.రెండూన్నర ఏళ్ల కిందట ఏ మాటలైతే మభ్యపెట్టి ఖమ్మం జిల్లాలో మరి ఓట్లు కొల్లగొట్టారో ఇవాళ అవన్నీ మర్చిపోయారు. ?ఇవాళ ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమే ఇందిరమ్మ రాజ్యమా?, పేదవాడి హక్కులు ఉన్న పేదవాడికి వాడి దగ్గర మరి పట్టాలు ఉన్నా...నోటికాడి ముద్ద లాక్కొని వాళ్లను మెడలు పట్టి గెంటేస్తున్నారు' అని కేటీఆర్ మండిపడ్డారు. కాగా, మంగళవారం ఉద్రిక్తత నడుమ వందల సంఖ్యలో ఇళ్లను కూల్చివేశారు. తెల్లవారుజాము నుండే అధికారులు భారీ పోలీసు బందోబస్త నడుమ జేసీబీలు, బుల్డోజర్లతో చేరుకుని సుమారు 400 ఇళ్లను కూల్చివేశారు. కలెక్టరేట్ సమీపాన పదేళ్లుగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించి సామగ్రితో పునరావాస కేంద్రాలకు తరలించారు. అయితే దీనిపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఎప్పట్నుంచో ఉండే ఇళ్లను కూల్చివేయడం దారుణమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## బ్యాంకు మేనేజర్?నే బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు! - రూ.1.44 కోట్లు స్వాహా

ఉగ్రవాదులతో సంబంధాలున్నాయని కెనరా బ్యాంకు మాజీ మేనేజర్‌ను బెదిరించిన సైబర్ నేరగాళ్లు, డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటూ రూ.1.44 కోట్లు కొట్టేశారు. హైదరాబాద్?లోని కొండాపూర్‌కు చెందిన 76 ఏళ్ల వృద్ధుడు కెనరా బ్యాంకు మేనేజర్‌గా జాబ్? చేసి పదవీ విరమణ పొందారు. జనవరి 17వ తేదీన ఆయనకు ఒక ఫోన్‌కాల్ వచ్చింది. ముంబయి ఏటీఎస్ నుంచి మాట్లాడుతున్నామని, ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన వ్యవహారంలో కేసు నమోదైందని చెప్పారు. ఆ తర్వాత కుమార్ పేరుతో మరొకరు కాల్‌లోకి తీసుకున్నాడు. కామేశ్వర్ ఆధార్ కార్డు వివరాలతో బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు గుర్తించామని, లావాదేవీల వివరాలు తనిఖీలు చేస్తామని చెప్పారు. తనకు ఉగ్రవాదులు, లావాదేవీలతో ఎలాంటి సంబంధంలేదని కామేశ్వరన్ చెప్పినా పట్టించుకోలేదు. ముకేశ్ శర్మ అనే మరో వ్యక్తి కాల్‌లోకి వచ్చాడు.

**బ్యాంకు లావాదేవీలు తనిఖీ**

కోర్టు ఆదేశాల ప్రకారమే తాము పని చేయాల్సి ఉంటుందని, ఈ విచారణ పూర్తయ్యే వరకూ హైదరాబాద్ నగరం దాటి వెళ్లొద్దని సైబర్ నేరగాళ్లు సూచించారు. కోర్టు విచారణకు ముందు కామేశ్వరన్ పేరును క్రైమ్ రికార్డుల్లో తనిఖీ చేయాల్సి ఉందని అన్నాడు. కొద్దిసేపటి తర్వాత అజయ్‌కుమార్ బన్సల్ పేరుతో మరొకరు కాల్‌లోకి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన కేసు కామేశ్వరన్ పేరుతో అనుమానితుడిగా ఉన్నాడని బెదిరించాడు. వృద్ధుడిని వీడియోకాల్‌లోకి తీసుకుని బ్యాంకు లావాదేవీలు తనిఖీ చేశారు. అనంతరం ఏటీఎస్ డీసీపీ ముకేశ్ వర్మ వీడియోకాల్‌లో వచ్చాడు. వృద్ధుడైనందున తాను సహాయం చేస్తానని, అంతకుముందు చెప్పినట్లు వినాలని సూచించాడు.

**బెయిలిప్పిస్తామంటూ పదే పదే డబ్బు అడగడం**

ఈ కేసు వ్యవహారం గురించి కుటుంబ సభ్యులు సహా ఎవరితోనూ పంచుకోవద్దని, ఆన్‌లైన్‌లో కూడా వెతకొద్దని హెచ్చరించారు. ఫోన్లు స్విచాఫ్ చేయించారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఇవన్నీ పాటించాల్సిందేనని భయపెట్టారు. కామేశ్వరన్ తాను సహకరిస్తానని చెప్పాడు. బ్యాంకు లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నందున తనిఖీ చేయాల్సి ఉందని, తాము చెప్పిన ఖాతాలకు డబ్బు బదిలీ చేయాలని ముకేశ్ చెప్పాడు. తనిఖీ పూర్తయ్యాక ఫిబ్రవరి 19వ తేదీన కోర్టు ఆదేశాలతో అంతా తిరిగి చెల్లిస్తామని అన్నాడు.

## బీఆర్ఎస్ క్యాడర్ లో జోష్ నింపేందుకు

# వరుస పర్యటనలలో కేటీఆర్



**హైదరాబాద్ :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు బీఆర్ఎస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డింది. కానీ గెలుపు ముగింట బోల్తాపడింది. కేవలం 17 మున్సిపాలిటీలకు మాత్రమే పరిమితం అయింది. 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా ఒక్క కార్పొరేషన్ ను గులాబీ పార్టీ దక్కించుకోలేదు. దీంతో క్షేత్ర స్థాయిలో ఏం జరిగింది అనే దానిపై గులాబీ అధిష్టానం ఆరా తీస్తోంది. దీంతో ఫలితాల నుంచి తేరుకుని క్యాడర్ లో ఉత్సాహం నింపేందుకు గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరుస పర్యటనలు చేస్తున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికల కంటే ముందే ఇంఛార్జిలను నియమించినప్పటికీ మాజీ, తాజా ఎమ్మెల్యేలే టిక్కెట్ల విషయంలో కీలకపాత్ర పోషించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే లపై వ్యతిరేకతతోనే పార్టీ ఓడిపోయిందని చర్చజరుగుతుంది. ఏడు 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. కానీ ఏ ఒక్క కార్పొరేషన్ లోనూ విజయం సాధించ లేకపోయింది. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఒక మహబూబ్ నగర్ కార్పొరేషన్ లోనే 15 డివిజన్లలో విజయం సాధించింది. కొత్తగూడెంలో 60 డివిజన్లలో 8 స్థానాల్లో, కరీంనగర్ లో 66 డివిజన్లు ఉంటే 9 డివిజన్లలో బిఆర్ఎస్ గెలిచింది.

రాష్ట్రంలోని 4 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ ఖాతా తెరవలేదు. కోస్గి,మక్తల్, ధర్మపురి, భైంసా మున్సిపాలిటీల్లో ఒక స్థానంలోను విజయం సాధించలేదు. ధర్మపురిలో 15 వార్డులు, కోస్గిలో 16 వార్డులు ఉండగా అన్నింటిలోనూ కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. 13 మున్సిపాలిటీల్లో గులాబీ పార్టీ సింగిల్ డిజిట్ కు పరిమితం అయింది. ఇక ఎల్లారెడ్డి, యాదగిరిగుట్ట, వడ్డేపల్లితో పాటు సుల్తానాబాద్, పెద్దపల్లి, నందికొండ, మంథని, మధిర, కొడంగల్, హాలియా, చొప్పదండి, భూత్పూర్, ఆత్మకూర్ మున్సిపాలిటీల్లో ఒక్కోవార్డులోనే బీఆర్ఎస్ విజయం సాధించింది. పార్టీ బలంగా ఉందని అంటున్న అర్బన్ ప్రాంతాల్లోను గులాబీ పార్టీ ఓడిపోవడంతో నేతలు, క్యాడర్ మధ్య సమన్వయ లోపం మరోసారి బయటపడింది. .మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పీడ్ పెంచారు. వరుసగా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. ఆదిలాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం జిల్లాల్లో పర్యటించారు.ఆదిలాబాద్ జిల్లా జైలు లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పరామర్శించారు. ఆ తర్వాత కుమ్మెర మల్లన్న ఘటనలో బాధిత కుటుంబాన్ని నాగర్ కర్నూల్ వెళ్లి ఓదార్చారు.ఖమ్మం నగరంలో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారి ఇళ్లను కూల్చివేయడంతో నిరాశ్రయులను ఇతర బిఆర్ఎస్ నేతలతో కలిసి గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో ఉండాలని కేటీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల ప్రభావం క్యాడర్ పై పడకుండా కేటీఆర్ వరుస పర్యటనలు క్యాడర్ లో ఎలాంటి జోష్ నింపుతుందో చూడాలి.

# వికసిత్ భారత్ 2026 పోస్టర్ రిలీజ్ చేసిన సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్




**కరీంనగర్ :** వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ ను సెంట్రల్ మిని స్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాలను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్సరాల వయసు గల యువతి యువకులకు 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ, అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఈ జిల్లాస్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలి అన్నారు. విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ పి.నితిన్ పాఠక్, టి.రాజయ్య, మరియు వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్, డాక్టర్ కే అర్జున్, వెంకటేశ్వర్లు, రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్రిక ప్రకటన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**రామగుండం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంచిర్యాల పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మంచిర్యాల ఏసిపి ఆరు ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం తీవ్ర ఆగ్రహం.

**ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి**




**జయశంకర్ భూపాలపల్లి :** కుమ్మెర మల్లన్న జాతరలో 2 నెలల పసి పాపను కాలుతో తొక్కి చంపిన ఘటనపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో నిర్వహించిన వేలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి మాట్లాడుతూ...కులం పేరుతో కులాహంకరం. కులం అంటే ఏంటో తెలియని వయసు దేవుడంటే ఎవరో తెలియని పసి మనసు గుడిలోకి అడుగుపెట్టింది అని ఆ తల్లికి ఆమె చేతిలో ఉన్న 2నెలల పాపకు ఈ అగ్రవర్ణ రెడ్ల కులస్తుల సమాజం చేసిన అన్యాయం ఇది అంతే కాకుండా ఈ వ్యవస్తలు ఎవరికోసం పని చేస్తున్నాయి అని మండ్డిపడ్డారు ఆ పాప చావుకు కారణం ముమ్మాటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వ హత్యగా ఎరుకల సంఘం తరుపున తీవ్రంగా కండ్డిస్తున్నాం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పాప చావుకు కారణమైన వారిని వెంటనే ఉరి తియ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం లేకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తాం అని హెచ్చరిస్తున్నాం అంతేకాకుండా అధికార పార్టీ అండ ఉందని బీసీ కులాలపై అలాగే ఎస్సి, ఎస్టీ కులస్థులను తక్కువ జాతి కులస్థులని అగ్రవర్ణ కులస్థులు దాడికి దిగితే కాలు కింద వేసి తొక్కుతాం అని హెచ్చరించారు.

## జనసేన సభ్యత్వం - కార్యకర్తకు భరోసా ఉద్యమిలను తయారు చేసే సామర్థ్యం సాధకులదే

**గోనెగండ్ల :** జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గపు ఇంచార్జీ శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యురాలు రేఖగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం రోజు జనసేన సాధక్ సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు సభ్యత్వం ఎంతో భరోసా కల్పిస్తుందని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వారిని సభ్యత్వాలు చేయించే వారిని పార్టీ సాధక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు, పార్టీ సభ్యత్వం పొందే వారిని ఉద్యమి లుగా పిలువబడుతుందన్నారు, మండలంలో గ్రామ గ్రామాల్లో పార్టీ సాదిక్ ఉన్నారని వారి ద్వారా పార్టీ సభ్యత్వం పొంది జనసేన పార్టీకి కొండంత బలం కలిగిన యువశక్తి సత్తా చాటేలా గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉద్యమిలను తయారు చేసేలా సభ్యత్వాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజక వర్గ మీడియా ఇంచార్జీ గానిగ బాషా, మండల నాయకులు మాలిక్, రామంజి నేయులు, భాస్కర్, ఉత్తేజ్, దూద్ పీరా, అలి బాషా, హనుమంతు, అదామ్ పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమం:సిఎస్

**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

## జూబ్లీహిల్స్‌లోని మంగళగౌరీ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం !

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్ నంబర్ 36లోని మెట్రో స్టేషన్ పక్కనే ఉన్న ప్రముఖ వస్త్ర దుకాణం మంగళగౌరి సిల్క్స్ షాపింగ్‌మాల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాపింగ్ మాల్ లోపలి భాగంలో ప్రారంభమైన మంటలు అత్యంత వేగంగా భవనం మొత్తానికి విస్తరించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, మంటలు మొదట లోపల అంటుకొని ఆ తర్వాత భవనం వెలుపల ఉన్న డెకరేషన్ సెట్టింగ్‌లతోపాటు మొత్తం భవనాన్ని చుట్టుముట్టాయి. వస్త్ర దుకాణం కావడంతో లోపల ఉన్న భారీ వస్త్ర నిల్వలు మంటలు త్వరగా వ్యాప్తించడానికి కారణమైనట్టు తెలుస్తోంది. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో మెట్రోస్టేషన్ మీదుగా వెళ్లే ప్రయాణికులు, వాహనాదారులు తీవ్ర ఉబ్బందులకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ ఇంజన్లతో సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదం మరింత తీవ్రతరం కాకుండా ఉండేందుకు, మంటలు పక్కనే ఉన్న ఇతర వాణిజ్య భవనాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. భవనం వెలుపలి నుంచి, లోపలి నుంచి నీటిని చిమ్మి మంటలు తీవ్రత తగ్గించారు. ప్రమాదం జరిగిన సమయంలో షాపింగ్‌లో మాల్‌లో సిబ్బంది, వినియోగదారులు ఉన్నట్టు సమాచారం. భవనంలో చిక్కుకున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ప్రత్యేక బృందాలు అతికష్టమ్మీద లోపలికి వెళ్లి వారిని రక్షించారు.

**కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది!**

ఈ భారీ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేదా ఇంకా ఏదైనా కారణం ఉందో పోలీసులు విచారణ మొదలు పెట్టారు. అంతే కాకుండా ప్రమాదం జరిగిన భవనంలో అగ్ని మాపక రక్షణ వ్యవస్థలు సరిగా ఉన్నాయో లేవో కూడా తనిఖీ చేయనున్నారు. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చాయి. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను అధికారులు క్రమబద్ధీకరించారు

## ఇథనైల్ లీక్ కావడమే మరణానికి కారణం

**హైదరాబాద్ :** రాజమహేంద్రవరంలో చోటుచేసుకున్న కల్తీ పాల కలకలంపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందిస్తోంది. పాలను చల్లబరిచే మేషిన్‌లో కూలెంట్‌గా వాడే ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయి పాలలో కలవడమే మరణాలకు దారితీసిందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పాలలో యూరియా కలిస్తే కిడ్నీ సమస్య రావడానికి, లివర్ దెబ్బతినడానికి కొంత కాలం పడుతుందని అధికారులు తెలిపారు. మంగళగిరిలోని ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్, ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. కల్తీ పాలు తాగిన ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మరణించగా, ప్రస్తుతం 15 మంది బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉందని, ఐదు నెలల చిన్నారితో పాటు ఇద్దరు చిన్నారులు కూడా చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు.పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, పాలను చల్లబరిచే యంత్రంలో కూలెంట్‌గా వాడే ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయి పాలలో కలవడమే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. పాలలో యూరియా కలిసినట్లు వస్తున్న వార్తలను కమిషనర్ కొట్టిపారేశారు. ఒకవేళ యూరియా కలిస్తే కిడ్నీ సమస్యలు రావడానికి చాలా కాలం పడుతుందని, కానీ ఇథలిన్ గ్లైకాల్ ప్రభావం 3-4 రోజుల్లోనే తీవ్రంగా ఉంటుందని వివరించారు. బాధితుల చికిత్స కోసం చెన్నై, ముంబైల నుండి ప్రత్యేక మందులను తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు.బాధితుల ఇళ్ల నుంచి పెరుగు, నెయ్యి, వెనిగర్ వంటి 10 రకాల నమూనాలను సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్, కాకినాడ ల్యాబ్‌లకు పంపారు. వీటి ఫలితాలు బుధవారం నుండి శనివారం మధ్య దశలవారీగా రానున్నాయి. ఈ ఫలితాల ఆధారంగా కల్తీకి సంబంధించి పూర్తి స్పష్టత రానుంది. ఇప్పటికే 110 కుటుంబాలకు చెందిన 315 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, క్రియాటినిన్ స్థాయి ఎక్కువగా ఉన్న ముగ్గురిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

**పాల విక్రయ, నిల్వ కేంద్రాల్లో తనిఖీలు**

ముందస్తు జాగ్రత్తగా ప్రభావిత ప్రాంతాల్లో డాక్టర్లను అందుబాటులో ఉంచారు. మరో నెల రోజుల పాటు ఇలాగే కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. మరోవైపు, ఈ ఘటనపై పోలీసు విచారణ ముమ్మరంగా సాగుతోంది. బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా పాల విక్రయ, నిల్వ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి, లైసెన్సులు లేని వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి హెచ్చరించారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com